# గండిపోశమ్మకు సంప్రోక్షణ కార్యక్రమం

దేవీపట్నం నవంబర్ 18(ప్రభాతవార్త): దేవీపట్నం మండలం గొందురు గ్రామంలో వెలసిన మాతృశ్రీ గండిపోశమ్మ అమ్మవారి ఆలయం గత ఆరు నెలలు నుండి గోదావరి వరదలు నేపథ్యంలో ఆలయం ముంపులోనే ఉంది అయితే వరదలు తగ్గుముఖం పట్టడంతో ఆరు నెలలు అనంతరం అధికారులు పర్యవేక్షణలో ఆలయాన్ని చుట్టుప్రక్కల పరిసరాలను శుభ్రం చేసి గండిపోశమ్మకు ఆలయ అర్చకులు సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించారు. తదుపరి ఆలయం పునఃప్రారంభం చేసి భక్తులకు అమ్మవారి దర్శనానికి అనుమతి ఇచ్చారు. భక్తులు యధావిధిగా వచ్చి గోదావరి పరివాహక ప్రాంతాలకు దూరంగా ఉండి అమ్మవారిని దర్శించుకోవలని ఆలయం



కార్యనిర్వహాణాధికారి లక్ష్మీకుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# శెట్టిబలిజ కార్తీక వన సమారాధన విజయవంతం చేయాలని పిలుపు

అమలాపురం,నవంబరు18,ప్రభాతవార్త : ఈ నెల 20 వ తేదీన అమలాపురం కొంకాపల్లి సత్తమ్మ తల్లి ఆలయం వద్ద జరప తలపెట్టిన కోనసీమ శెట్టిబలిజ కార్తీక వనసమారాద నకు అందరూ తరలిరావాలని శెట్టిబలిజ యువనాయకులు , కార్తీక వనసమారాదన నిర్వాహకులు వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. అన్ని ప్రాంతాల నుంచి ఎంతో ఉత్సాహంగా తరలి వస్తున్నారన్నారు. ఆయన స్వగ్రుహం వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎంతో ఉత్సాహభరితంగా జరుగనున్న ఈసమారాధనకు శాంతియుతంగా తరలిరావాలని ఉద్బోదించారు. అందరూ ఐక్యతను చాటాలనే లక్యంతో ఏర్పాటు చేసామన్నారు. ఆదివారం నిర్వహించబోయే శెట్టిబలిజ సమారాధన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సుభాష్ పిలుపునిచ్చారు. వన సమారాధనలో కుటుంబ సమేతంగా పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి రాజకీయ పార్టీలకు అతీతంగా ఉన్న శెట్టి బలిజ కులస్తులు ఈ వన సమారాధనకు భారీగా హాజరవుతారని సుమారు 50,000 మందికి భోజన సదుపాయం ఏర్పాటు చేస్తున్నట్లు సుభాష్ తెలిపారు. మాజీ కౌన్సిలర్ వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ఈమహా సమారాదన తో సంఘటితను చాటాలని భారీఎత్తున



తరలివస్తున్నారన్నారు. సంఘటితంగా మన హక్కులు కాపాడుకోవాలని అన్నారు. అలాగే కాపు సోదరులు సంఘిభావం చెప్పా రని ఇది సంతోషదాయకమన్నారు. కోనసీమ శెట్టిబలిజ వన సమారాధన కులాన్ని అంతాఒకతాటిమీదుకు తీసుకు వచ్చేందుకు, భవిష్యత్తు కార్యాచరణకు రూపొందించుకోనేందుకు దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శెట్టిబలిజ నాయకులు దాసరి వీర వెంకట సత్యనారాయణ, కేత శ్రీనివాసరావు, గుబ్బల ప్రసాద్, ఐవి నారాయణ నాయకులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బండారులంకలో వాటర్ లైన్ కు సర్పంచ్ సునీత శంకుస్థాపన

అమలాపురం రూరల్, నవంబర్ 18 ప్రభాతవార్త : అమలాపురం రూరల్ మండలం బండారులంక గ్రామ పంచాయతీ 16వ వార్డు నందు వాటర్ పైప్ లైన్ వేయుట కోసం గ్రామ సర్పంచ్ పెనుమాల సునీత ఏడుకొండలు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు పిచ్చుక వీరేంద్ర శ్యామ్, సొసైటీ అధ్యక్షులు దంగేటి వీర వెంకట సత్యనారాయణ ( బుల్లబ్బులు ), ఎంపిటేసి గుత్తుల ఝూన్సీ లక్ష్మీ, మురుగుల రాజు, దంగేటి మహేష్, ముషిని నాగరాజు, వాస షణ్ముఖ రావు,



గుమ్మడి మల్లేశ్వర రావు, బాల, శ్రీను, రాంబాబు, మల్లేశ్వర రావు, డి. శ్రీను మరియు గ్రామంలోని పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# యశోద సహ నిర్మాత మీడియాతో మాట-మంతి

అనపర్తి నవంబర్ 18 ప్రభాతవార్త : శ్రీ చక్ర ఆయిల్స్ అధినేత, యశోద సహనిర్మాత చింతా గోపాలకృష్ణారెడ్డి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రత్యేక ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించారు. చిన్నప్పటి నుండి సినీ రంగంలో అడుగు పెట్టాలన్నదే నా ధ్యేయమని ఈ రంగంలో కష్ట నష్టాలు ఉన్నప్పటికీ ముందడుగు వేసి సహ నిర్మాతగా రెండో సినిమా యశోదతో హిట్ సాధించడం జరిగిందని లాభాల కంటే కూడా చిత్రం విజయం మరింత ఆనందాన్ని ఇస్తుందని శ్రీ చక్ర ఆయిల్ ఫ్యాక్టరీ అధినేత, యశోద సహనిర్మాత చింతా గోపాలకృష్ణారెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ వినోదం అంటే ముందుగా గుర్తు వచ్చేది సినిమా అని ఆ రంగంపై మక్కువతో సహ నిర్మాతగా వ్యవహరించడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో ఏదైనా క్యారెక్టర్ లో నటించే అవకాశం ఉందా? అని ప్రశ్నించగా ఏమో జరగవచ్చేమో అని సమాధానం చెప్పారు. అదేవిధంగా భవిష్యత్తులో ఓటీటీ రంగంలోకి కూడా ప్రవేశించే అవకాశం ఉందని చెప్పారు. లాభా పేక్షతో సినీ రంగంలోకి ప్రవేశించలేదని నాకంటూ ప్రత్యేక పరిశ్రమ, వ్యాపారాలతో స్థిర పడటం జరిగిందని లాభనష్టాల్లో ఏది జరిగినా పర్వాలేదనే ఉద్దేశం, ధైర్యంతో సినీ పరిశ్రమలో అడుగు పెట్టడం జరిగిందని దేవుడు కరుణించి ప్రేక్షకులు మెచ్చడంతో యశోద చిత్రం విజయానందంలో ఉన్నామని గోపాలకృష్ణారెడ్డి తెలిపారు. ఎందరో యువకులు సినీ రంగంపై పిచ్చితో, ఆశతో మంచి మంచి ఉద్యోగాలు సైతం వదులుకుని ఎంతోమంది ఆశావాహులు అవకాశాలు కోసం వెతుకుతూ తమ భవిష్యత్తు పాడు చేసుకునే వ్యక్తులు కూడా ఎంతోమంది ఉన్నారని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. శివలెంక కృష్ణ ప్రసాద్ వంటి మంచి నిర్మాతతో పాటుగా సహనిర్మాతగా యశోద సినిమాకు ఉండటం చాలా తృప్తిగా ఉందని చెప్పారు. ఎటువంటి పరీక్షలు లేకుండానే ఈ రంగం వైపు రిస్క్ చేసి అడుగులు వేయడం జరిగిందని గోపాలకృష్ణారెడ్డి వివరించారు. ఇటీవల కాలంలో కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో ఎందరో పేద ప్రజలకు రైజింగ్ హాండ్స్ ఫర్ హెూప్ సంస్థ ద్వారా



ప్రతిరోజు ఉచితంగా ఆహారం అందించిన గొప్ప వ్యక్తి ఇంకా ఎందరో పేద ప్రజలకు ఆయన సహాయ సహకారాలు అందించారు. ఇక వైద్యం చేయించుకోలేక ఎంతోమంది పేదలు ఇబ్బందులు పడుతున్నారని వీలైనంత త్వరలో సొంత గ్రామం అనపర్తిలో ఒక ఆసుపత్రి ఏర్పాటు చేసి తక్కువ ధరకే వైద్యం అందించాలనే లక్ష్యంతో ఉన్నానని ఒక ప్రశ్నకు సమాధానంగా ఆయన తెలిపారు. అదేవిధంగా యశోద విజయం తర్వాత అనేకచోట్ల నుండి ఫోన్లు చేసి పలువురు అభినందించడం పట్ల చాలా సంతోషంగా ఉందని యశోద విజయం ఇంత గుర్తింపు తీసుకురావడం మరో అడుగు ముందుకు వేసేందుకు ప్రోత్సాహకరంగా ఉంటుందని చింతా గోపాలకృష్ణారెడ్డి సంతోషంతో చెప్పారు. చిత్ర విజయానికి సహకరించిన ప్రేక్షకులకు,జనాల్లోకి తీసుకెళ్తున్న మీడియాకు గోపాలకృష్ణా రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



తూర్పుగోదావరి
కాకినాడ. కోనసీమ.

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

# సమస్యలు పరిష్కారానికే గడపగడపకు కార్యక్రమం.. ఎంఎల్ఏ పర్వత ప్రసాద్..

శంఖవరం : నవంబర్ 18 ప్రభాతవార్త 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం మండలంలోని కొంతంగి కొత్తూరు గ్రామంలో శుక్రవారం నిర్వహించారు . ముందుగా గ్రామంలో ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రంను ఎమ్మెల్యే పర్వత ప్రారంభించారు. అనంతరం ప్రారంభించిన గడపగడపకు కార్యక్రమంలో ప్రత్తిపాడు శాసనసభ్యులు పర్వత ప్రసాద్ మూడేళ్లలో సంక్షేమ, అభివృద్ధి పథకాల ద్వారా చేసిన మంచిని వివరించి.. ఏవైనా సమస్యలు ఉంటే అక్కడికక్కడే పరిష్కరించి.. ప్రజల ఆశీర్వాదం అడుగు అడుగున తీసుకున్నారు.. గడప గడపకూ వెళ్లిన ఎంఎల్ఏ పర్వతకు ప్రతి నెలా ఒకటో తారీఖునే ఠంచనుగా ఉదయమే రూ.2,500 చొప్పున పెన్షన్ ఇచ్చి, మనవడిలా సీఎం వైఎస్ జగన్ ఆదుకుంటున్నారని వృద్ధులు కృతజ్ఞతలు తెలిపారు. సొంత అన్నలా, తమ్ముడిలా సీఎం వైఎస్ జగన్ అమ్మ ఒడి కింద రూ.15 వేలు ఇస్తుండటం వల్ల పిల్లలను బాగా చదివించుకోగలుగుతున్నామని అక్కచెల్లెమ్మలు ప్రజాప్రతినిధులకు వివరించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన కింద ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఆర్థిక సహకారం అందించడం వల్లే ఒక్క రూపాయి కూడా అప్పు చేయకుండా ఉన్నత చదువులు చదివించుకోగలిగామని.. అధిక వేతనంతో కూడిన ఉద్యోగాలు కూడా వస్తున్నాయని సంతోషంతో వివరించారు. ఇంటి స్థలంతోపాటు ఇల్లు కూడా కట్టిస్తూ సొంతింటి కలను నెరవేస్తున్న సీఎం



వైఎస్ జగన్ వెంటే నడుస్తామని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దూడల రామస్వామి, మండల వ్యవసాయ శాఖ చైర్మన్ నడిగట్ల నానాజీ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె రాంబాబు, తహసిల్దార్ కే సుబ్రహ్మణ్యం, అన్నవరం ఎస్ ఐ పసుపులేటి శోభన్ కుమార్, ఎంపీటీసీ నడిగట్ల వీర్రాజు, వైకాపా నాయకులు కూ నిశెట్టి మాణిక్యం,బొమ్మిడి సత్తిబాబు, పోలం వెంకటరత్నం, బైరా ఉప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల ఆత్మగౌరవ ఉత్సవ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన పి ఓ సూరజ్ గనోరే

రంపచోడవరం,నవంబర్ 18 ప్రభాత వార్త : దేశ స్వాతంత్రం కొరకు పోరాటం చేసిన మహానుభావులందరికీ స్మరించుకునే బాధ్యత ప్రతి పౌరుడు పై ఉందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే పేర్కొన్నారు, శుక్రవారం స్థానిక ఐటీడీఏ కార్యాలయము నుండి గిరిజనుల ఆత్మగౌరవ ఉత్సవాలకు సంబంధించిన గిరిజన విద్యార్థులతో నిర్వహించిన ర్యాలీని ప్రాజెక్ట్ అధికారి ప్రారంభించారు, ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ పి ఓ మాట్లాడుతూ ఈనెల 19,20 తేదీలలో విశాఖపట్నంలో నిర్వహిస్తున్న గిరిజనుల ఆత్మగౌరవ ఉత్సవాలకు ఏజెన్సీలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలు, అదేవిధంగా ఇతర పాఠశాలలోని చదువుతున్న విద్యార్థులు వివిధ రకాలైన ఆటల పోటీలలో ప్రతిభాను కనపరిచిన విద్యార్థులకు ఎంపిక చేసి సుమారు 130 మంది విద్యార్థులకు ఈ ఉత్సవాలకు పంపడం జరిగిందని ఆయన తెలిపారు, అదేవిధంగా దేశ స్వాతంత్రం కోసం మన రాష్ట్రం నుండి సుమారు 525 మంది పోరాట యోధులను గుర్తు చేసుకునే బాధ్యత మనందరిపై ఉందని ఆయన అన్నారు, ఏజెన్సీలో వివిధ ఆటల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు రాష్ట్ర రాష్ట్రస్థాయి ఆటల పోటీల్లో పాల్గొంటారని ఆయన అన్నారు, అదేవిధంగా ఏజెన్సీలోని అన్ని పాఠశాలలలో గిరిజనుల ఆత్మగౌర ఉత్సవాలకు సంబంధించిన ర్యాలీలు నిర్వహించి అదేవిధంగా వివిధ పాఠశాలలలో ఆత్మగౌరవ ఉత్సవాలకు సంబంధించిన లైవ్ టెలికాస్ట్ నిర్వహించడం జరుగుతుందని



ఆయన అన్నారు, అదేవిధంగా ఈనెల 21వ తేదీన ఈ ఉత్సవాలకు సంబంధించిన ర్యాలీలు ప్రజా ప్రతినిధులతో నిర్వహించి పాఠశాలలో ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సహించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రాజెక్టు అధికారి తెలిపారు, ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్, సి హె, శ్రీనివాసరావు, లైజన్ అధికారి, బి ఎస్ కుమార్, సూపర్డెంట్లు, బి. కిషోర్, రమణ,ప్రధానోపాధ్యాయులు, కె ఆర్ పి కుమార్, బుల్లయ్య, మల్లమ్మ, సీఎం ఓలు,ప్రసాద్, కె. శ్రీనివాసరావు, ఫిజికల్ డైరెక్టర్, కె. తిరుపతిరావు, కె. పోతురాజు వార్డెన్లు యస్ వి. రాజారావు, వెంకన్న, వీరమణి,ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు,

# వాలంటీర్లు నియామకం..

ప్రత్తిపాడు నవంబర్ 18 ప్రభాతవార: ప్రత్తిపాడు గ్రామ సచివాలయం పరిధిలోని ఇరువురు వాలంటీర్లను ప్రత్తిపాడు శాసనసభ్యులు పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ ఆదేశాల మేరకు నియామకం జరిగిందని గ్రామపంచాయతీ కార్యదర్శి ద్విభాష్యం శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం గ్రామపంచాయతీ సర్పంచ్ గుడాల విజయలక్ష్మి చేతుల మీదుగా నియామకపు పత్రాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న ప్రవేశపెట్టిన పథకాలను తోటి వాలంటీర్లు మాదిరిగా ప్రజలకు అన్ని రకాల సంక్షేమ కార్యక్రమాల్లో అమలుచేసి ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం పని చేయాలని సూచించారు. సచివాలయం 1 ఒక్క వాలంటీరు, మరియు సచివాలయం 3 లో మరో వాలంటీరును ఎంపీడీవో వెంకటాచలం పంచాయతీకి పంపించారని తెలిపారు.



# పట్టాలు తిరిగి తీసుకుంటామనడం అన్యాయం– బర్ల

సీతానగరం నవంబర్ 18 ప్రభాతవార్త : పేదలు ఇల్లు నిర్మించుకోవడానికి కనీస సౌకర్యాలు కల్పించకుండా పట్టాలు తిరిగి తీసుకుంటామనడం తీవ్రమైన అన్యాయమని బలహీనవర్గాల ప్రతినిధి బర్ల బాబూరావు అన్నారు. మండలంలో సింగవరం గ్రామంలో ఇల్లు పట్టాలు తీసుకుని నిర్మాణానికి నోచుకోకుండా మిగిలిపోయిన స్థలాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షలాది ఇల్లు ఇస్తున్నామని చెప్పి పదిశాతం ఇల్లు కూడా ఈ ప్రభుత్వం నిర్మించలేకపోయిందని అన్నారు. పేదలకు ఇళ్ళు పేరుతో అధికారపార్టీ కొట్లాదిరూపాయలు అవినీతికి పాల్పడిందని అన్నారు. నివాసయోగ్యం కానీ స్థలాలు ఎకరా నలభై లక్షలు వరకూ కొనుగోలుచేసి కమీషన్లు పంచుకున్నారని అన్నారు.



# అజ్ఞాన చీకటిని తొలగించేవి గ్రంథాలయాలు

ఏలేశ్వరం నవంబర్ 18 (((ప్రభాతవార్త): మానవుల్లో అజ్ఞానం అనే చీకటిని తొలగించేవి గ్రంథాలయాలని ఎం ఎస్ ఎస్ ట్రస్ట్ చైర్మన్, వార్డు కౌన్సిలర్ గ్రంథాలయ భవన స్థలదాత మూది నారాయణస్వామి పిలుపునిచ్చారు. 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా స్థానిక శాఖ గ్రంథాలయం పాలకుడు కవికొండల సత్యనారాయణ ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న మూది మాట్లాడుతూ మానవుల్లో దాగి ఉన్న అజ్ఞానాన్ని తొలగించేందుకు గ్రంథాలయాలు పుస్తక పఠనం చేయడం ద్వారానే సాధ్యమవుతుంది అన్నారు. స్థానిక శాఖ గ్రంథాలయ పాలకుడు కవికొండలు మాట్లాడుతూ ఈనెల 20వ తేదీ వరకు వారోత్సవాలు జరుగుతాయని ఇందులో భాగంగా ప్రతిరోజు విద్యార్థులకు మత్తు పదార్థాలు, చెడు వ్యసనాలు వలన కలుగు నష్టాలను వివరిస్తూ వ్యాసరచన పోటీలు, విద్యార్థులకు దిశ యాప్ యొక్క ఆవశ్యకతను వివరిస్తున్నట్లు ఆయన తెలిపారు.



## గల్ఫ్ గృహ కార్మికుల హెల్పింగ్ హాండ్స్ సంస్థ సురేంద్ర కు ఆర్థిక సాయం



సఖినేటిపల్లి నవంబర్ 18, ప్రబాత వార్త: సఖినేటిపల్లి మండలం అంతర్వేది కర గ్రామం, ప్రకాశపురం లో చొప్పాల సురేంద్ర కు గల్ఫ్ గృహకార్మికుల హెల్పింగ్ హాండ్స్ కువైట్ సంఘం ఆర్థిక సాయం అందజేశారు. గల్ఫ్ గృహకార్మికుల హెల్పింగ్ హాండ్స్ కువైట్ సంఘం వ్యవస్థాపకులు తెన్నేటి ఫిలిప్ కు శ్రీ నవోదయ ఎలక్ట్రికల్ అండ్ ప్లమ్మింగ్ యూనియన్ అధ్యక్షుడు రాపాక చిన్ని తెలియజేయగా ఫిలిప్ స్పందించి చో సురేంద్ర కు ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం 10 వేలు రూ.లు ముమ్మిడి బాలరెడ్డి (కువైట్) ఆర్థికసాయం అందజెచినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వై ఎస్ ఆర్ సి పి ఎస్ సి సెల్ కార్యదర్శి నల్లి డేవిడ్ రాజ్, ఎంపిటిసి కే నాని, గేదుల యాకోబు, ముత్యాల శ్రీనివాస్, సంస్థ అధ్యక్షులు ఏడిద శివాజీ, సంస్థ సెక్రటరీ గంటా శేఖర్, యన్ రామారావు, ఎన్ ప్రసాద్, అర్ చిన్ని, తాడి సహదేవ్, జే విజయకుమార్, అర్ సత్యనారాయణ, ఎం రెడ్డి, ఎన్ మోహనకుమర్, పాలపర్తి శేఖర్, తాడి మోహన్బాబు, ఛాపల చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వల్లీసుబ్రహ్మణ్యేశ్వర స్వామిషష్ఠి మహెూత్సవాల ఆహ్వానపత్రిక విడుదల



కోరుకొండ నవంబర్ 18 (ప్రభాతవార్త) కోరుకొండ శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి69వ షష్టి మహెూత్సవ ఆహ్వాన పోస్టర్ ని ఆలయ కమిటీ అధ్యక్షులు వుల్లి వీరభద్ర వెంకట సత్య ప్రసాద్ (బుజ్జి బాబు) సెక్రటరీ ఒంటిపల్లి సత్యనారాయణ, ట్రెజరర్ కటకం సత్యనారాయణ, కమిటీ సభ్యులచేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 29 నుండి ప్రారంభమై వచ్చేనెల 4వ తేదీ వరకు షష్టి మహెూత్సవాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. తొలిరోజుస్వామివారిఆలయం వద్ద వీరభద్రుని సంబరం,అనంతరంఆలయం నిర్మాణ దాతల కుటుంబ సభ్యులచే శ్రీ స్వామివారి కల్యాణమహెూత్సవం,బాణాసంచాకార్యక్రమంజరుగుతుందన్నారు. ఆరు రోజులపాటు ప్రేక్షకులను అలరారించేసాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి, 13వ తేదీ స్వామివారి కల్యాణ మండపం నందు 108 మంది దంపతులచే స్వామివారి సామూహిక శాంతి కళ్యాణం జరుగుతుందని, అనంతరం కళ్యాణ దంపతులకు స్వామివారి తీర్థప్రసాదాలు తిరుమల విద్యాసంస్థలు వారి ఆర్థిక సహాయంతో జరుగునని అన్నారు. అనంతరం స్వర్గస్తులైన కమిటీ సభ్యులు అల్లంపల్లి చినబాబు, అర్చకులు కాళ్లకూరి మూలేశ్వర శర్మ లకు కొంతసేపు అంజిలి ఘటించారు. ఈ ఆరు రోజులపాటు నిర్వహించే కార్యక్రమాలలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని, ఆలయ ప్రాంగణంలో నిర్వహించే సాంస్కృత కార్యక్రమాలలో ఎటువంటి ఘర్షణలకు తావు లేకుండా అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పసుపులేటి అబ్బులు, నీరుకొండ బాబ్జి, కటకం చలం, తాడి హరిచంద్ర ప్రసాద్ రెడ్డి, ముషిని శ్రీను, బద్దిరెడ్డి సత్యనారాయణమూర్తి (దొర) కోలా వీరేష్ కుమార్, కేతినీడి అశోక్ కుమార్, వుల్లి కాశీ విశ్వనాథ్, లక్ష్మీ రామకృష్ణ, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## సాంకేతిక సమస్యలను అధిగమిస్తే రైతులకు అంతా మేలే.. ఆర్డీవో ముక్కంటి..



అంబాజీపేట, నవంబర్ 18, ప్రభాతవార్త : ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఆన్లైన్ విధానాల్లో ఉన్న సాకేతిక సమస్యలను అధిగమిస్తే రైతులకు అంతా మేలే జరుగుతుందని కొత్తపేట ఆర్డీవో ఎం.ముక్కంటి అన్నారు. మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలనలో భాగంగా అంబాజీపేట మండలంలో శుక్రవారం పర్యటించిన ఆయన తహసీల్దార్ కార్యాలయంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు.ఈ సార్వా సీజన్లో కొత్తపేట రెవెన్యూ సబ్ డివిజన్ పరిధిలో 1.09 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగులును లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. డివిజన్ పరిధిలోని ఏడు మండలాల్లో 44,174 ఎకరాల్లో వరి సాగు చేపట్టారన్నారు. ఇంత వరకు 3,488 ఎకరాలకు సంబంధించి 7,899.77 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 56 రైతు భరోసా కేంద్రాల ద్వారా 1,948 మంది రైతుల నుండి కొనుగోలు చేశామన్నారు. రైతులు తమ ధాన్యాన్ని ఆన్లైన్ ద్వారా విక్రయించుకోవాలని 17 శాతం వరకు తేమను అనుమతిస్తామన్నారు. సాధారణ రకం క్వింటాకు రూ.2,240లు, 75 కేజీలకు రూ.1,530లు ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ఏ గ్రేడ్ క్వింటాళ్లుకు రూ.2,060, 75 కేజీలకు రూ.1.540 ప్రభుత్వ మద్దతు ధరగా నిర్ణయించామన్నారు. రైతులు దళారులను ఆశ్రయించి మోసపోకుండా ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించుకోవాలన్నారు. రైతులకు చెల్లించవలసిన నగదును యూజర్ చార్జీలతో మొత్తాన్ని ధాన్యం కొనుగోలు చేసిన 21 రోజుల్లోనే వారి వారి బ్యాంకుల ఖాతాలకు జమ చేస్తామన్నారు. మండలంలో మూడు ఆర్బీకేల ద్వారా ఆరుగురు రైతుల నుండి 33.75 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ ఎల్. జోసెఫ్, వ్యవసాయాధికారులు సీహెచ్.డి. విజయ్ కుమార్, ఎ.కల్యాన్ సూర్యకుమార్ లు పాల్గొన్నారు.

# ప్రజాభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

### వివిధ శాఖల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే గొల్లపల్లి ఆదేశాలు



యానాం నవంబర్ 18,ప్రభాత వార్త: యానం నియోజకవర్గం నియోజకవర్గ పరిధిలో ప్రజాభివృద్ధి, సంక్షేమ పథకాలను వేగవంతంగా అమలు చేసేలా అధికారులు సహకరించాలని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ కోరారు. శుక్రవారం స్థానిక ప్రాంతీయ పరిపాలన అధికారి కార్యాలయంలో పరిపాలన అధికారి మునిస్వామి అధ్యక్షతన మున్సిపాలిటీ, పీడబ్ల్యుడి , మత్స్యశాఖ, విద్య, వైద్య తదితర శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొల్లపల్లి మాట్లాడుతూ ఈనెల 7వ తేదీన పుదుచ్చేరి అసెంబ్లీ ఎదుట నిరాహారదీక్షకు దిగిన అనంతరం తాను సీఎం రంగసామికి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం ఇచ్చిన నేపథ్యంలో వాటిపై తీసుకున్న చర్యలపై ప్రధానంగా చర్చించారు. ముఖ్యంగా సముద్రంలో ఓఎన్జిసి సంస్థ రెండవ గ్యాస్ పైప్ లైన్ నిర్మాణం చేస్తున్న నేపథ్యంలో మత్యకారులకు ఇవ్వనున్న పరిహారాన్ని అర్హులైన వారందరికీ అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కరోనా మృతుల కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా చెల్లించాల్సిన నష్టపరిహారం, అక్షయపాత్ర ద్వారా వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పథకం అమలు, నియోజకవర్గ పరిధిలో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులకు ఆయుష్మాన్ భారత్ పథకం అమలు, ఓఎన్జిసి ,ఎంపి లాడ్, ఎమ్మెల్యే లాడ్ నిధుల ద్వారా చేపట్టిన పనుల పురోగతి గూర్చి చర్చించారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ ఎం రామలింగేశ్వర రావు, పిడబ్ల్యూ ఇఇ ఫకీర్ స్వామి, డిప్యూటీ తహిసిల్దార్ సత్యనారాయణన్, విద్యాశాఖ అధికారి పంపన లక్ష్మణ్ ప్రవీణ్, హెల్త్ డిడి రవిశంకర్, తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయానికి వచ్చిన అర్జీలు వెంటనే పరిష్కరించాలి..ఎంపీడీఓ కె. బాపన్నదొర



రాజవొమ్మంగి, నవంబరు 18, ప్రభాతవార్త : సచివాలయాలకు వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని, సచివాలయ అన్ని సేవలు ప్రజలకు తెలపాలని ఎంపీడీఓ కె. బాపన్నదొర సచివాలయ ఉద్యోగులకు సూచించారు. శుక్రవారం గడుఓకుర్తి నూతన సచివాలయం భవనం, రైతు బరోసా కేంద్రం భవనాలను తనిఖీ చేశారు. సచివాలయం రిజిస్టర్లు, రికార్డులను తనిఖీ చేసి విధులను బాధ్యతగా నిర్వహించాలన్నారు. కింద్ర సచివాలయంలో జరుగుతున్న ఆధార్ అప్ డేసన్ కార్యక్రమాన్ని చూసారు. కింద్ర సచివాలయం లో రికార్డుల, రిజిస్టర్లు తనిఖీ చేయడం జరిగింది, ఈకార్యక్రమంలో ఎంపీడీఓ బాపన్నదొర, సర్పంచులు సవిరాల చంద్రుడు, బూసరి సత్యనారాయణ, ఉద్యోగులు పాల్గొన్నారు.

**నేడు కింద్రలో గడప గడపకూ మన ప్రభుత్వం**

శనివారం కింద్ర సచివాలయం పరిధిలో గల కింద్ర, కిర్రాబు పంచాయతీలో గల గ్రామాల్లో జరిగే గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే దనలక్ష్మి పాల్గొంటారని ఎంపీడీఓ బాపన్నదొర తెలిపారు.

## ఆత్రేయపురం శివాలయంలో ఘనంగా లక్ష బిల్వార్చన, ప్రత్యేక పూజలు. శాంతి కళ్యాణం



ఆత్రేయపురం,18(ప్రభాతవార్త) : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండల కేంద్రమైన ఆత్రేయపురం శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత రాజరాజేశ్వర స్వామి, అలాగే చరిత్ర ప్రసిద్ధిగాంచిన ర్యాలీ శ్రీ ఉమాక మండలేశ్వర స్వామి ఆలయాలలో ఘనంగా లక్ష బిల్వార్చన, ఏకాదశి రుద్రాభిషేకం, శాంతి కళ్యాణం, సహస్ర దీపాలంకరణ సేవతదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఆత్రేయపురం శివాలయంలో ప్రధాన అర్చకులు పుల్లేటికుర్తి భాస్కర శర్మ, వాడపల్లి జనార్ధన ఆచార్యులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు శాస్త్రవేత్తంగా నిర్వహించారు. అలాగే ర్యాలీ శ్రీ ఉమాక మండలేశ్వర స్వామి ఆలయంలో ప్రధాన అర్చకులు శంకర్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఆలయాలలో పెద్ద సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## సంపూర్ణ ఆరోగ్యం పై విద్యార్థులకు అవగాహన సదస్సు




మామిడికుదురు. నవంబర్18 ప్రభాతవార్త : వాజ్ పేయి సేవా సమితి ఆధ్వర్యంలో మామిడికుదురు దీప్తి జూనియర్ కళాశాలలో శుక్రవారం మంచి ఆహారం, సంపూర్ణ ఆరోగ్యం, మంచి అలవాట్లు, మంచి జీవన విధానం, పరిశుభ్రత, ఆరోగ్యభద్రత అనే అంశాలపై అవగాహన సదస్సు జరిగింది. సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న నగరం ఎస్సై షేక్ జానీ బాషా మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. క్షణికా వేశంతో ఆత్మహత్యలు చేసుకోవడం వల్ల వారిపై ఆధారపడిన కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నాయన్నారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని భవిషత్తులో మంచి ఉద్యోగాలు చేస్తూ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో దీప్తి విద్యాసంస్థల అధినేత డి.వి.వి. సత్యనారాయణ సేవాసమితి అధ్యక్షులు నక్కాత్రిలోచనారావు ప్రధాన కార్యదర్శి పసుపులేటి మహాలక్ష్మిరావు, కటికిరెడ్డి తమ్మయ్య నాయుడు,నన్నేషా హుస్సేన్, బైరిశెట్టి వెంకటేశ్వరరావు లు పాల్గొన్నారు.

## నేడే పాఠశాలల పాత భవనాలకు వేలం పాట

అయినవిల్లి , **నవంబర్ 17 ( ప్రభాత వార్త ) :** మండలంలోని పలు గ్రామాలలో మండల ప్రజా పరిషత్ పాఠశాలల పాత భవనాలకు ఈనెల 19న ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద వేలంపాట నిర్వహించబడునని ఎంపీడీవో తాడి శ్రీ ఆచార్యులు ఒక ప్రకటనలో తెలిపారు. విలస శివారు ఎస్ ఎం కాలనీలో ఉన్న ఎంపీపీ పాఠశాలకు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు వేలంపాట జరుగునని పాటదారుడు రూ.12000 కనిష్ట సొమ్ము చెల్లించాలన్నారు. చింతనలంక గ్రామంలో మెయిన్ ఎంపీపీ పాఠశాలకు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉదయం 10:30 గంటలకు వేలంపాట జరుగునని పాట దారుడు కనిష్ట సొమ్ము రూ.8,500 చెల్లించాలన్నారు.నేదునూరు గ్రామం చిక్కాల వారి వీధిలో ఎంపీపీపీ పాఠశాలకు గ్రామపంచాయతీలో మధ్యాహ్నం మూడు గంటలకు పాట జరుగునని పాట దారుడు కనిష్ట సొమ్ము రూ.15000 చెల్లించాలన్నారు. నేదునూరు మెయిన్ ఎంపీపీపీ పాఠశాలకు పంచాయతీ కార్యాలయం వద్ద మధ్యాహ్నం నాలుగు గంటలకు వేలం పాట జరుగునని పాట దారుడు కనిష్ట సొమ్ము రూ. 16,000 చెల్లించాలని ఆయన తెలిపారు. ఆయా పాఠశాలలకు వేలం పాటను పరిపాలన అధికారి జేయుల్ఎన్ దీక్షితులు నిర్వహించనున్నారు. శానపల్లిలంక గ్రామ శివారు గుంట్రు వారి పేటలో ఉన్న ఎంపిపిపి పాఠశాలకు ఉదయం 10 గంటలకు పంచాయతీ కార్యాలయం వద్ద వేలంపాట జరుగునని పాట దారుడు కనిష్ట సొమ్ము రూ.10వేలు చెల్లించాలన్నారు. శానపల్లిలంక మెయిన్ ఎంపీపీపీ పాఠశాలకు ఉదయం 10 గంటలకు పంచాయతీ కార్యాలయం వద్ద వేలంపాట జరిగునని పాటదారుడు కనిష్ట సొమ్ము రూ. 5000 చెల్లించాలన్నారు. తొత్తరమూడి గ్రామం జై భీమ్ నగర్ లో ఉన్న ఎంపీపీపీ పాఠశాలకు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మధ్యాహ్నం మూడు గంటలకు వేలంపాట జరుగునని పాటదారుడు కనిష్ట సొమ్ము రూ. 9000 చెల్లించాలన్నారు. తొత్రముడి గ్రామం పెదపాలెం లో ఉన్న ఎంపీపీ , యూపీ పాఠశాలకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మధ్యాహ్నం నాలుగు గంటలకు వేలంపాట జరుగునని పాట దారుడు కనిష్ట సొమ్ము రూ.13,500 చెల్లించాలని ఆయన తెలిపారు.ఆయా పాఠశాలల వేలం పాటలకు విస్తరణాధికారి కె వి ఎస్ మోహన్ కృష్ణ వేలంపాట నిర్వహించనున్నారని ఎంపీడీవో తెలిపారు.

## అమృతీశ్వరుడికి వైభవంగా లక్షబిల్వార్చన



కె గంగవరం నవంబర్ 18 ప్రభాతవార్త : మండల కేంద్రమైన కే గంగవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ బాలాత్రిపురసుందరి సమేత అమృతీశ్వరస్వామి వారికి విశేషపూజలు నిర్వహించారు. కార్తీక మాసం కావడంతో స్వామివారికి విశేషాలంకారణ చేసి గ్రామస్తులచే లక్షబిల్వార్చన, అగ్ని హెూమాలు, దీపోత్సవాలు, సూర్య నమస్కారాలు ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా పూజలు నిర్వహించారు.

## నేడు వికాస ఆధ్వర్యంలో బొమ్మూరులో జాబ్ మేళా

కాకినాడ సిటీ, నవంబర్ 18,(ప్రభాతవార్త) : వికాస ఆధ్వర్యంలో శనివారం రాజమహేంద్రవరంలో బొమ్మూరు హార్లిక్స్ ఫ్యాక్టరీ ఎదురుగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు వికాస ప్రోజెక్ట్ డైరెక్టర్ కె.లచ్చారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో స్టార్ హెల్త్ లైఫ్ ఇన్సూరెన్స్,ఎ.డి.ఎం (ఎజన్సీ డెవలప్మెంట్ మేనేజర్), సేల్స్ మేనేజర్, ఎం.సి.వి బజాజ్ సంస్థలో బ్రాంచ్ మేనేజర్, సేల్స్ కో-ఆర్డినేటర్స్, ఏరియా మేనేజర్, అకౌంటెంట్ %ఓ% రిసెప్షనిస్ట్, కోజంట్ ఇ సర్వీసెస్ సంస్థలో బిపిఒ, డెక్కన్ కెమికల్స్ సంస్థలో ట్రైనీ(ప్రొడక్షన్), ఇసుజు మోటార్స్ లిమిటెడ్, కె.ఐ. ఎం. ఎల్, హెూండాయ్ మోబీస్ సంస్థలో టెక్నిషియన్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామనీ, ఉద్యోగాలకు ఇంటర్, డిగ్రీ, ఐ.టి.ఐ, డిప్లొమో, బి.టెక్, ఎం.ఎస్సి (ఆర్గానిక్ కెమిస్ట్రీ) ఉత్తీర్ణులైన 40 సంవత్సరాల లోపు అభ్యర్థులు అర్హులనీ, వీరికి నెలకు రూ.10,000/- నుండి రూ.20,000/ వరకు జీతంతో పాటు ఇన్సెంటివ్స్ భోజనం, వసతి, రవాణా సౌకర్యం ఆయా ఉద్యోగాలను బట్టి ఉంటుందనీ,ఆసక్తి గల అభ్యర్థులందరూ ఈనెల 19వ తేదీ శనివారం వికాస కార్యాలయం, కలెక్టరేట్, రాజమహేంద్రవరం వద్ద ఉదయం 9 గంటలకు సర్టిఫికెట్స్ జెరాక్స్తో హాజరుకావలెననీ, మరిన్ని వివరాలకు 83090 10013, www.vikasajobs.com వెబ్సైట్ లో సంప్రదించవచ్చుననీ పేర్కొన్నారు.

## ధాన్యాన్ని ఎగుమతి చేయండి మహాప్రభో... రైతులు ఆవేదన



కొత్తపేట నవంబర్ 18 (ప్రభాత వార్త) వరి కోసి దాన్యం రాశులు చేసి సుమారు పది రోజులు గడుస్తున్నా అంతంతమాత్రంగా ధాన్యాన్ని ఎగుమతి చేస్తున్నారని శుక్రవారం నాడు ఆవిడి గ్రామ రైతులు ఆవిడి ప్రాథమిక వ్యవసాయ సహకార పరిమిత సంఘం వద్ద ఆందోళన చేపట్టారు. ధాన్యం రాశులు చేసి ఉంచిన ఇప్పటివరకు ధాన్యం ఎగుమతి చేసే ఏర్పాటులు సరిగా చేయడం లేదని. ధాన్యం ఎగుమతికి సంచులు కూడా ఇచ్చే స్థితిలో ప్రభుత్వం లేదా అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకొనటమే తప్ప రైతులకు ఒరిగేదేమీ లేదని రైతుల ఆవేద వ్యక్తం చేశారు.ఆవిడి సహకార సంఘం వద్ద రైతులు అధికారులను సొసైటీ అధ్యక్షులను నిలదీశారు. మేము పండించిన ధాన్యాన్ని స్వేచ్ఛగా అమ్ముకోవడానికి లేకుండా ప్రభుత్వం షరతుల విధించి వాలంటరీ వ్యవస్థ నుంచి సొసైటీలకు మిల్లర్లకు పంపి రైతులను ఇబ్బంది పెడుతున్నారని, రైతులు సొసైటీ వద్ద ఆందోళన వ్యక్తం చేశారు.ఇప్పటికీ నెలరోజులు గడుస్తున్నా ధాన్యం తీసుకెళ్లలేదంటూ ఒకే కాటాపై నెలలు తరబడి పట్టుబడులు పడుతున్నారంటూ ఏదైనా అడిగితే సరైన సమాధానం ఉండడం లేదని సంచల కొరత ఉందని మొుహం చాటేస్తున్నారని రైతులు ఆవేదన చెందుతున్నారు. జట్టు కూలీలకు నగదు, ఎగుమతి దిగుమతికి బస్తాకి రూ 70 వసూలు చేస్తున్నారంటూ ఇప్పటికే మేము చాలా పెట్టుబడి పెట్టి ఇబ్బందులు పడుతున్నామని మా ధాన్యాన్ని మమ్మల్ని స్వచ్ఛందంగా అమ్ముకునే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలంటే రైతులు కోరుతున్నారు. ఇదే విధానం కొనసాగితే దాల్వాకు క్రాఫ్ హాలిడే ప్రకటించవలసి వస్తుందని రైతులు వ్యక్తం చేస్తున్నారు.

## రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలలో సత్తా చాటిన శ్రీవిద్యా స్కూల్ విద్యార్థులు



తుని, నవంబర్ 18, ప్రభాతవార్త : శ్రీ సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలలో పట్టణంలోని శ్రీవిద్య విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి జూనియర్ విభాగంలో ప్రథమ స్థానం సాధించారు. శ్రీవిద్య ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఎనిమిదో తరగతి చదువుతున్న కంకిపాటి భాస్కర్, కొత్తల దిలీనా రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలలో బహుమతులు సాధించారు. శ్రీవిద్య కరస్పాండెంట్ దాడిశెట్టి విష్ణు చక్రం, ప్రిన్సిపల్ ఎ. దేవి మరియు ఉపాధ్యాయులు బహుమతులు సాధించిన విద్యార్థులను అభినందించారు.

# మంత్రి రాజా సహకారంతో సిసి రోడ్ నిర్మాణం

## - వైసిపి నేత గంటా చక్రరావు



తుని, నవంబర్ 18, ప్రభాతవార్త : మంత్రి దాడిశెట్టి రాజా సహకారంతో కొత్త సూరవరం శ్రీ పరదేశమ్మ అమ్మవారి ఆలయం వీధిలో సి సి రోడ్డు నిర్మాణం జరుగుతుందని వైసీపీ నేత గంటా చక్ర రావు అన్నారు. ఈ సందర్భంగా రోడ్డు నిర్మాణ పనులను పరివేక్షిస్తున్న చక్రరావు మాట్లాడుతూ ఎస్.అన్నవరం కొత్త సురవరంలో వేంచేసి యున్న శ్రీ పరదేశమ్మ అమ్మవారిని దర్శించేందుకు వచ్చే భక్తులు రోడ్డు సదుపాయం లేక ఇబ్బందులు పడుతున్నారని మంత్రి రాజాకు విన్నవించడం జరిగిందన్నారు. సమస్యపై స్పందించిన మంత్రి అధికారులను ఆదేశించి సీసీ రోడ్ నిర్మాణానికి సహకరించారన్నారు. ఈ రోడ్డు నిర్మాణం జరిగితే స్థానికులతో పాటు సుదూర ప్రాంతాలనుండి అమ్మవారిని దర్శించేందుకు వచ్చే భక్తులకు కూడా చక్కని రోడ్డు మార్గం ఏర్పడుతుందన్నారు. సుమారు 25 లక్షల నిధులతో రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. రోడ్డు నిర్మాణానికి సహకరించిన మంత్రి రాజాకు శ్రీ పరదేశమ్మ బాల భక్త వినాయక సంఘం కమిటీ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ వైసిపి నేతలు వేముల శివ,వంగలపూడి అప్పారావు, పైల రాజు,రెడ్డి వీరబాబు, నిట్లా గంగానాగేశ్వరరావు, వంగలపూడి చిన్న వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ప్రకటించిన నిబంధనలకు ధాన్యం విక్రయించలేం

## కూలీల రేట్లు ఆకాశాన్ని అంటుతున్నాయ్

యు.కొత్తపల్లి ప్రభాత వార్త: ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం ఆర్.బి.కెలకు విక్రయించలేమని, ప్రస్తుత కాలంలో కూలీలా రేట్లు అధికంగా పెరగడంతో ధాన్యన్ని ఆరబెట్టి రైతు భరోసా కేంద్రాలకు విక్రయించాలంటే అధిక సొమ్ము హెచ్చించాల్సిన పరిస్థితులు ఉన్నాయని,రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అధ్యక్షతన ఆర్.బి.కె కు ధాన్యం విక్రాంచేందుకు రైతులకు అవగాహన సదస్సు ను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డి ఎల్ డి ఓ పి. నారాయణమూర్తి హాజరై రైతులకు పలు సూచనలను తెలియజేసారు. రైతులకు, అధికారులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. తేమ 17 శాతం వచ్చేంత వరకు ధన్యాన్ని అరబెట్టడానికి సుమారు 10 నుండి 15 రోజులు పడుతున్నందున కూలీల రేట్లు అదనంగా చెల్లించాల్సిన పరిస్థితి ఉందని, వారు అధికారులకు తెలిపారు. అంతేకాకుండా కూలీల కొరత అధికంగా ఉండడంతో అధిక సొమ్మును వెచ్చించి కూలీలు తీసుకురావడం కష్టతరమైన పనిని రైతుల ఆందోళన చెందారు. ప్రస్తుత కాలంలో వరి కోతలు యంత్రాల సహాయంతో కోయడం జరుగుతుందని. దీనివల్ల దాన్యంలో తేమశాతం 24 వరకు ఉంటుందని రైతులు వాపోయారు. మరో ప్రక్క దాల్వా సీజన్ ప్రారంభం కావడం వల్ల పొలాలని శుభ్రం చేసి నారు మల్లు తయారు



చేసుకోవడం ఆలస్యం అయితే దాల్వా పంట చివరికి వచ్చేసరికి నీరు ఎద్దటి ఏర్పడుతుందని తెలియజేశారు. ప్రభుత్వం నిర్దేశించే తేమ 17 శాతానికి వచ్చేలా ఆరబెట్టడానికి క్వింటా ధాన్యానికి సుమారు 250. నుండి 300 రూ. ఖర్చుతో కూడుకున్న పనని దీనిపై ప్రభుత్వ అధికారులు ఈ సమస్యలను అర్థం చేసుకుని కోత కోసిన ధాన్యన్ని నేరుగా మిల్లర్లకు అమ్ముకునే విధంగా, ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా సీఎంఆర్ ద్వారా చేయించుకునే వెసులు బాటు కల్పించాలని రైతులు అధికారులను కోరి వినతి పత్రాన్ని డి ఎల్ డి ఓ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ జ్యోతుల బాబులు ,అగ్రికల్చర్ ఏఈ జోగురాజు, మండల రైతులు, రావు చిన్నారావు, రావు అశోక్, పలువురు రైతులు పాల్గొన్నారు.

# గోకవరంలో "గో" వ్యధ



గోకవరం. నవంబర్ 18. ప్రభాత. వార్త :గోకవరం:మండలంలోని గోకవరంలో జరిగే సంత ఎంతో ప్రసిద్ధిగాంచింది. చుట్టుపక్కల గ్రామాల నుంచి బతుకుతెరువుకు గోకవరం సంతకు వచ్చి వ్యాపారాలు చేస్తూ తమ జీవనోపాధికి తోడ్పడతారు. ఒకప్పుడు గోకవరంలో సంత మార్కెట్ కు ఎంతో మంచి పేరు ఉంది. ఇక్కడకు చుట్టుపక్కల గ్రామాల నుంచి చీపిర్లు, చింతపండు, పప్పులు, కూరగాయలు, అలా నిత్యవసర సరుకులు ఏజెన్సీ ప్రాంతాల నుంచి తీసుకువచ్చి అమ్ముకొని జీవనం సాగిస్తారు. కానీ ఇదే సంత వారంలో ఒక సోమవారం మాత్రమే జరిగేది కానీ ఇప్పుడు పశువుల వ్యాపారస్తులకు డబ్బులు గిట్టుబాటు కాక ఇదే సంతను వారంలో రెండుసార్లు పెడుతున్నారు. . సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకొని ఆవుల ట్రాన్స్పోర్ట్ ని ఆపగలిగితే గోమాతని ఇదివరకు రోజుల్లో చూసినట్టే చూడగలుగుతాము. లేకపోతే కొన్నాళ్లకు ఆవులు కనుమరుగయ్యే అవకాశాలు ఎన్నో ఉన్నాయి. వ్యాపారస్తులకు కావలసింది డబ్బే.. అది దయమైన దేవత అయిన వాళ్లకి అవసరం లేదు ఇలాంటి వారిపై నిఘా పెట్టి అధికారులు సరైన చర్యలు తీసుకోవాలని గ్రామంలో ప్రజలు కోరుతున్నారు,

# విశ్వేశ్వర స్వామి ఆలయంలో 23న దశమ మహాకుంభాభిషేకం

శంఖవరం నవంబర్ 18 ప్రభాతవార్త : పవిత్ర కార్తీకమాసం పరిష్కరించుకుని కత్తిపూడి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 23న దశమ మహాకుంభాభిషేకం మహోత్సవం నిర్వహించనున్నామని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మంచాల సత్యనారాయణ పేర్కొన్నారు మండలంలోని కత్తిపూడి లో గల ఆలయంలో శుక్రవారం మహా కుంభాభిషేకనికి సంబంధించిన కర్రపత్రాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరమ పవిత్రమైన సప్త నది జల సహిత మహా కుంబాభిషేకం కోసం ఈనెల 23న 621 కలశాలతో 21 వేద పండితులతో అత్యంత వైభవంగా నిర్వహించనున్నామని ఈ మహోత్సవాన్ని బ్రహ్మశ్రీ ఆగమ ప్రతిష్ట ఆచార్య గాయత్రి దేవి ఉపవాసకులు ఘంటసాల సోమేశ్వర శర్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని అని పేర్కొన్నారు 22న సాయంత్రం మహాగణపతి పూజ ఆలయ శుద్ధి రక్షాబంధన్ మహా రుద్ర పారాయణం మహా మృత్యుంజయ జపం మహాకుంభాభిషేక అధిష్టాన దేవతల వాహనం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు మహా కుంభాభిషేకం రోజున స్వామి అమ్మవార్లకు



ఆలయశక్రమునకు గర్భాలయంలోనూ ఏకకాలంలో మహా కుంభాభిషేకం జరుగునని అనంతరం అఖండ అన్న సమారాధన ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు శుక్రవారం కరపత్రాన్ని స్థానిక శాసనసభ్యులు పర్వత పూర్ణ చంద్ర ప్రసాద్ కు అందజేసి కుంభాభిషేకానికి ఆహ్వానించడం జరిగిందని పేర్కొన్నారు భక్తులు మహిళలు పాల్గొని స్వామివారి దర్శించుకోవాలని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఆనంద్ రెడ్డి దుర్గారావు సుబ్రమణ్యం వీరబాబు రమణమూర్తి వెంకటేశ్వరరావు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## గ్రామీణ ఉపాధి హామీలను నెరవేర్చాలని రాష్ట్ర ఉపాధ్యక్షుడు మేడిది పరంధామయ్య డిమాండ్.



పి గన్నవరం నవంబర్ 18 ( ప్రభాత వార్త) ప్రభుత్వం ఫీల్డ్ అసిస్టెంట్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్స్ యూనియన్ (సిఐటియు అనుబంధ సంస్థ) రాష్ట్ర అధ్యక్షుడు మేడిది పరంధామయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన పి. గన్నవరంలో మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అతి తక్కువ వేతనంతో, ఉద్యోగ భద్రత లేకుండా ఫీల్డ్ అసిస్టెంట్లు పనిచేస్తున్నారన్నారు. రాష్ట్రంలో నిరుపేద కూలీలు వలసలు పోకుండా గ్రామాలలోనే ఉపాధి చూపుతూ రాష్ట్ర ప్రభుత్వానికి ఫీల్డ్ అసిస్టెంట్లు అవార్డులు తెచ్చి పెడుతున్నారన్నారు. ఈ మేరకు రాష్ట్రమంత్రి బొత్స సత్యనారాయణ ఉద్యోగులు తీరే కోరికలు కోరాలంటూ చేసిన వ్యాఖ్యలు వెనక్కు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీలకు రావాల్సిన వేతనబకాయలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ఆయన కోరారు.

# చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో విద్యార్థుల ప్రతిభ



రావులపాలెం,నవంబరు 18 (ప్రభాతవార్త): నమాజంలో ఉన్నటువంటి అంధ విశ్వాసాలను మూఢ నమ్మకాలను తొలగించి విద్యార్థి దశనుండే పిల్లల్లో సైన్సు అభివృద్ధి చేయాలని మండల విద్యాధికారి ఎం హరిప్రసాద్ అన్నారు. శుక్రవారం రావులపాలెం జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా టాలెంట్ టెస్టులో వెదిరేశ్వరం జిల్లా పరిషత్ హైస్కూల్, రావులపాలెం సిద్దార్థ స్కూల్ కు చెందిన విద్యార్థులు ప్రథమస్థానంలో నిలచి జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ కు ఎపికైనట్లు జనవిజ్ఞాన వేదిక జనరల్ సెక్రటరీ పి లింగేశ్వరరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పిఎంసి చైర్మన్ కనికిరెడ్డి, హెచ్. ఎమ్ సుబ్బరాజు, సర్వారాయుడు, విజయభాస్కర్, పల్లి ప్రసాద్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# డా. బి.ఎస్.ఎన్.మూర్తి కి గురు స్పందన పురస్కారం

గండేపల్లి నవంబర్ 18 (ప్రభాతవార్త): గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ కళాశాల నందు హెచ్ %డ% బి.ఎస్ విభాగాధిపతి గా పనిచేస్తున్న డా. బి.ఎస్.ఎన్.మూర్తి కు స్పందన ఇదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ వారు ఇటీవల నిర్వహించిన ఉమ్మడి గోదావరి జిల్లాల ఉపాధ్యాయుల సదస్సులో జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం లో 'గురు స్పందన" పురస్కారం అందుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ . డా. డోలా సంజయ్ సుబ్రహ్మణ్యం తెలియజేసారు. స్పందన ఫౌండేషన్ చైర్మన్ డా. ఇదా శామ్యూల్ రెడ్డి, రాజమహేంద్రవరం జైళ్ల శాఖ సూపరింటెండెంట్ ఎస్. రాజారావు,ల చేతుల మీదుగా గురు స్పందన పురస్కారం తీసుకున్నట్లు డా.మూర్తి ఆనందం వ్యక్తం చేశారు. . ఒక మంచి సంస్థ ద్వారా గురు స్పందన పురస్కారం అందుకోవడం ఆనందంగా ఉందని ఆయన అన్నారు. డా. మూర్తి కి అవార్డు రావడం పట్ల ఆదిత్య అధినేత డా. ఎన్. శేషారెడ్డి, వైస్ చైర్మన్ డా. ఎన్.



సతీష్ రెడ్డి, ఆదిత్య డిగ్రీ కళాశాలల సెక్రటరీ డా. ఎన్.సుగుణ రెడ్డి, క్యాంపస్ డైరెక్టర్ డా. మేడపాటి శ్రీనివాస్ రెడ్డి,ప్రిన్సిపాల్ డా. డోలా సంజయ్ సుబ్రహ్మణ్యం,డీన్ డా. ఎ . రామకృష్ణ, విభాగాధిపతులు ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

# వైభవంగా కలస పూజ మహోత్సవం



పెదపూడి, నవంబర్ 18, ప్రభాతవార్త : గొల్లలమామిడాడ మణికంఠ ఆలయంలో వైభవంగా కలశపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. కాకినాడ జిల్లా పెదపూడి మండలం గొల్లల మామిడాడ గ్రామంలో వేంచేసి ఉన్న మామిడి శ్రీ మణికంఠ స్వామి ఆలయంలో డి ఆర్ కె గురుస్వామి పీఠం వద్ద గురుస్వాముల ఆధ్వర్యంలో కన్నె స్వాములతో కలస పూజ మహోత్సవం జరిగింది.ముందుగా ఆలయంలో ఉన్న అయ్యప్ప గణపతి సుబ్రహ్మణ్య స్వాముల ఉత్సవ మూర్తులను పీఠం మీద ప్రతిష్ఠించి అష్టోత్తర పూజ, మణికంఠ స్వామికి సహస్రనామార్చన నిర్వహించారు. స్వాములతో భజన కార్యక్రమం, పడిపూజ మహోత్సవం నిర్వహించారు. ఆలయ ప్రాంగణం శరణు ఘోషతో మార్మోగింది. కన్నె స్వాముల కలస పూజలో పాల్గొని పునీతులయ్యారు. స్వామి సన్నిధిలో విశిష్టమైన సేవలు అందించిన గురుస్వాములకు, స్వాములకు మురళీకృష్ణ రెడ్డి సాలువ , జ్ఞాపికలతో గురు సత్కారం చేశారు. అనంతరం స్వాములకు ప్రసాద వినియోగం చేశారు. కార్యక్రమంలో గురు స్వాములు చిన్న గురుస్వామి, మొన్న గురుస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# చెకుముకి సైన్స్ సంబరాలులో భాష్యం విద్యార్థుల హవా

జగ్గంపేట నవంబర్18 ప్రభాతవార్త : స్థానిక రావులమ్మ నగర్ లో గుంటూరు వారిచే నడపబడుతున్న భాష్యం స్కూల్ నందు జూనియర్ మరియు సీనియర్ విద్యార్థులు శుక్రవారం జరిగిన చెకుముకి సైన్స్ పరీక్షల్లో పాల్గొని మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కుసిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక వారి ఆధ్వర్యంలో నిర్వహించబడిన చెకుముకి సైన్స్ విజ్ఞాన పరీక్షల్లో భాష్యం విద్యార్థులు పాల్గొని మండల స్థాయిలో జూనియర్ భాగంలో కె అనుహ్య ఆరో తరగతి కే గ్రీష్మ ఏడవ తరగతి అలాగే మండల స్థాయి సీనియర్స్ విభాగంలో పి రాజారెడ్డి పదవ తరగతి ఎండి మనీషా తొమ్మిదవ తరగతి మరియు వి హర్షిని ఎనిమిదో తరగతి ప్రథమ స్థానంలో నిలిచి బహుమతులను కైవసం



చేసుకున్నారన్నారు. ఈ సందర్భంగా మండల స్థాయిలో జూనియర్స్ మరియు సీనియర్స్ విభాగంలో బహుమతులు అందుకున్న విద్యార్థులకు భాష్యం చైర్మన్ భాష్యం రామకృష్ణ గారు జోనల్ ఇంచార్జ్ గోవిందరాజు గారు ప్రిన్సిపల్ సత్యనారాయణ గారు ప్రైమరీ ప్రిన్సిపాల్ కే వాణి మరియు ఉపాధ్యాయ, ఉపాధ్యాయతర సిబ్బంది అభినందించారు.

# జర్నలిస్టులు వైద్య విభాగ అభివృద్ధికి సూచనలివ్వాలి



కాకినాడ క్రైం, నవంబర్ 18, ప్రభాతవార్త : జర్నలిస్టులు వైద్య విభాగ అభివృద్ధికి సూచనలివ్వాలని వైఎస్సార్సీపీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్.పితాని అన్నవరం కోరారు. గత నెలలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో కొంత మంది జర్నలిస్ట్ సోదరులు కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో గుండె సంబంధిత వైద్యుడు లేరని, స్కానింగ్ యంత్రం పనిచేయడం లేదని తెలిపారన్నారు. ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వద్దకు తీసుకు వెళ్ళడం జరిగిందన్నారు. సానుకూలంగా స్పందించిన సీఎం అధికారులను ఆదేశించడంతో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో కార్డియాలజీ వైద్యుడును నియమించారన్నారు. అదే అలాగే అతి త్వరలో స్కానింగ్ యంత్రం కొనుగోలు చేసేందుకు చర్యలు చేపట్టారన్నారు. ప్రతి పేద వారికి నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అని ఆయన పేర్కొన్నారు. సమస్య తెలియ చేసిన వెంటనే పరిష్కరించిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్ట్ మిత్రుల వల్లే ఈ సమస్యలు వెలుగులోకి వచ్చాయని, పేద వారికి మరింతగా మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా తగు సలహాలు ఇవ్వాలని డాక్టర్ పితాని అన్నవరం కోరారు.

# బోయ, వాల్మీకి, బెంతు, ఒరియాలను ఎస్టీ జాబితాలో చేర్చొద్దు

వి. ఆర్. పురం, నవంబర్ 18, ప్రభాతవార్త : బోయ, వాల్మీకి, బెంతు, ఒరియాలను ఎస్ టి జాబితాలో చేర్చవద్దని, గిరిజన సంఘం రాష్ట్ర అద్యక్షులు లోత రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుకృవారం మండలంలోని కిష్టారం గ్రామంలో, ఆ సంఘం మండల నాయకులు పూనెం ప్రతీఫ్ కుమార్ అద్యక్షతన ఏపి గిరిజన సంఘం మండల 3.వ మహాసభ జరిగింది. మహాసభ ప్రారంభానికి ముందుగా సంఘం జండాను ఆ సంఘం సీనియర్ నాయకులు కుంజా నాగిరెడ్డి అవిష్కరించారు. సభకు లోతా రామారావు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. గిరిజన చట్టాలు, హక్కుల రక్షణకై ఆదివాసిలంతా ఐక్యమై పోరాటం చేయాలని రామారావు పిలుపునిచ్చారు. మోదీ ప్రభుత్వం జాతీయ అడివి సంరక్షణ సవరణ బిల్లును రూపొందించి, అడవులను కార్పోరేట్ కంపెనీలకు దోచి పెట్టాలని చూస్తుందన్నారు. దీనిలో భాగంగానే పీసా, అడవి హక్కుల చట్టాలను నిర్వర్యం చేయాలని కేంద్ర ప్రభుత్వం కుట్రచేస్తుందని ఆరోపించారు. సిఐటియు జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ, సీసం రమేష్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం వన్యప్రాణులకు ఇస్తున్న ప్రాధాన్యత, ఆదివాసి గిరిజనులకు ఇవ్వటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మోడి సర్కార్ గిరిజనుల పట్ల అనుసరిస్తున్న వైఖరిని గిరిజన యువత, మేధావులు గమనించాలన్నారు.




# నెల్లి పాక లో డ్రైవ్ ఫ్రెష్ కార్యక్రమం..

ఏటపాక: నవంబర్ 18 ( ప్రభాత వార్త): మండల పరిధిలోని నెల్లి పాక గ్రామంలో స్వచ్చ భారత్ కార్యక్రమం లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన టాయ్ లెట్స్ డే కార్యక్రమం లో భాగంగా నెల్లి పాక గ్రామం లో ఉన్న హిందూస్తాన్ పెట్రోలియం బంక్ అవరణంలో డ్రైవ్ అండ్ ఫ్రెష్ లో భాగంగా ఆధునిక సదుపాయాలతో ఎర్పాటు చేసిన మరుగుదొడ్లు హెచ్.పి.సి.ఎల్ డిప్యూటీ మేనేజర్ భాను ప్రకాష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విహార యాత్రికులకు,ప్రయాణికులకు ఇబ్బంది కలుగకుండా ఇటువంటి చర్యలు చేపట్టినట్టు తెలిపారు.అనంతరం బంక్ సిబ్బందికి అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,అలాగే మంటలు ఆక్సిజన్ తో అదుపు చేసి వంటి చర్యలు పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్.పి.సి.ఎల్ సేల్స్ ఆఫీసర్ సతీష్ కుమార్, డీలర్ ఎం వి శ్రీ గ్రామస్తులు కిలారి వెంకన్న బాచినేని రామకృష్ణ,,చంద్ర శ్రీను, పుట్టి రమేష్ బాబు,ముప్పాల వీర వెంకయ్య, యలమోలు రమేష్,భద్ర రావు, సాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

